https://vijayamdaily.com

విజయం

అక్షర సమరానికి నాంది..

పేజీలు : 08

ఖమ్మం | భద్రాద్రి | కొత్తగూడెం

మంగళవారం / మార్చి 14 / 2023

https://vijayamdaily.com



## కుక్కల దాడికి బాలుడు మృతి

### - కన్నీంటి పర్వంతమైన కుటుంబం

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

మండల పరిధిలోని పుటాని తండా గ్రామపంచాయతీలో కుక్కల దాడికి బాలుడు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బానోతు రవీందర్, సంధ్య దంపతులకు, చిన్న కుమారుడైన, బానోతు భరత్(5) బాలుడు గ్రామంలో పిల్లలతో ఆడుతుండగా వీధిలో ఉన్న కుక్కలు, ఆదివారం సాయంత్రం సమయంలో వీధి కుక్కలు ఆ బాలుడి పై దాడి చేశాయి. 2లో..

## ఆర్ఆర్ఆర్ మూవీకీ ఆస్కార్ రావటం పట్ల సంబరాలు..

### - టపాసులు చేసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

4లో..



# కేసీఆర్‌ను గద్దె దింపే దమ్ము నీకుందా..?

## అసలు నీ స్థాయి ఏంటో నువ్వు తెలుసుకో

- పొంగులేటి పై ధ్వజమెత్తిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయం - మంత్రి పువ్వాడ
- ఖమ్మం జిల్లాలో వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్షాలు గోదావరిలో కలవడం ఖాయం
- ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ లోని 18వ డివిజన్ ఇళ్ల పట్టాల కార్యక్రమంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్







(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

సీఎం కేసీఆర్ ను గద్దె దింపే దమ్ము, ధైర్యం నీకుందా..? కేసీఆర్ అంటే ఏమనుకుంటున్నావ్..? అసలు నీ స్థాయి ఎంటో నీకు తెలుస్తుందా..? నీ పైసలు నీకు అండగా ఉంటాయా..? ఈ రోజు నీతో ఉండే జనం రేపు ఉంటారా..? సీఎంపై ఆరోపణలు చేసే స్థాయా నీది.. నోరు జాగ్రత్త.. అంటూ రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు మేలు చేసేందుకు తీసుకొచ్చిన జీవో నెంబర్ 58,59 పథకం క్రింద ఖమ్మం నగరంలో అర్హులైన వారికి 18వ డివిజన్ రామకృష్ణ నగర్ లో ఆయా పట్టలను రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరంలోని 16, 18, 19 21, 22, 23వ డివిజన్ పేదలకు జీవో 58,59 పట్టాలను మంత్రి పువ్వాడ పంపిణీ చేశారు.

2లో..

## హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్రకు రాండీ..!

- యాత్రలో భాగస్వాములు కండి
- పిలుపునిచ్చిన సీఎల్పీనేత మల్లు భట్టి విక్రమార్క



2లో..

(ఖమ్మం/మధిర-విజయం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే హత్సే హాత్ జూడో అభియాన్ యాత్రకు ప్రజలందరూ పెద్ద ఎత్తున హాజరుకావాలని ఆ యాత్రలో భాగస్వాములు కావాలని సెల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. మధిర పట్టణంలోని మల్లు భట్టి విక్రమార్క క్యాంప్ కార్యాలయంలో ఐదు మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో మధిర నియోజకవర్గ శాసనసభ్యులు శాసనసభాపక్ష నేత మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ..అదిలాబాద్ జిల్లాలో బోథ్ నియోజక వర్గం బజరహత్నూర్ మండలం పిప్పిరి గ్రామంలో పాదయాత్రలో ప్రారంభమై ఖమ్మం జిల్లాలో పాదయాత్ర ముగుస్తుంది. 39 అసెంబ్లి నియోజక వర్గాలను టచ్ చేస్తూ మొత్తం 1,365 కిలోమీటర్ల మేర యాత్ర చేయనున్నట్లు భట్టి విక్రమార్క వెల్లడించారు.

## ఖమ్మంలో 'రష్మీ' సందడి



2లో..

- 'లక్ష్మి శ్రీనివాస జ్యూయలరీస్' షోరూమ్‌ను ప్రారంభించిన మంత్రి పువ్వాడ అజయ్
- ఖమ్మంలో బంగారంతో మెరిసిన రష్మీ
- భారీగా తరలివచ్చిన జన సందోహం

ఖమ్మం, మార్చి13(విజయం న్యూస్):

ఖమ్మంలో బుల్లితెర యాంకర్, ప్రముఖ నటి రష్మీ సందడి చేసింది.. ఖమ్మం నగరంలోని ఇల్లందు క్రాస్ రోడ్డులో నూతనంగా నిర్మించిన 'లక్ష్మీ శ్రీనివాస' జ్యూయలరీస్ షోరూమ్ ను ప్రముఖ నటి, టీవీ యాంకర్ రష్మీతో కలిసి రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్

# కేసీఆర్‌నీ గద్దె దింపే దమ్ము నీకుందా

**మొదటి పేజీ తరువాయి..**

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఖమ్మం లోనే మొదటిగా జీవో నెంబర్ 58, 59 పథకం క్రింద పెద్ద ఎత్తున పట్టాలు సిద్ధం చేసి పంపిణీ చేస్తున్నామని అన్నారు. మునుపెన్నడూ లేని విధంగా తెరాస ప్రభుత్వంలో పేదలు ప్రభుత్వ స్థలాల్లో తాత్కాలికంగా ఎర్పాటు చేసుకున్న నివాసాలకు వారికే ఈ పథకం ద్వారా శాశ్వత ఇళ్ళ పట్టాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. పేదలకు పూర్తి స్థాయిలో న్యాయం జరగాలనే ఉద్దేశంలో మొన్న జరిగిన క్యాబినెట్ లో మంత్రులం అందరూ కలిసి జీవో 58, 59ని పొడిగించాలని విజ్ఞప్తి చేయగా ముఖ్యమంత్రి కేసీఅర్ సానుకూలంగా స్పందించి గడువును పొడిగించారని పేర్కొన్నారు. ఇంకా దరఖాస్తు చేసుకొని వారు మళ్ళీ ధరఖస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆయా పట్టాలు అందిస్తామని మంత్రి పువ్వాడ స్పష్టం చేశారు. ఖమ్మం నగరంలోనే నిర్మించిన 2వేల మందికి డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించి పేదలకు అందజేశమని అన్నారు. ఇళ్లు రాని వారికి సొంత స్థలం ఉన్న వారికి రూ. 3 లక్షలు ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం తరుపున ఇస్తామని అన్నారు. పేదవాళ్ళ పట్ల ప్రభుత్వం ఎంతో చిత్తుశుద్ధితో వ్యవహరిస్తున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని అన్నారు. ఖమ్మం నగరంలో ఒకానొక రోజు త్రాగునీటి కొరత ఉండేదని, తెలంగాణ ప్రభుత్వం వచ్చాకే పకడ్బందీ ప్రణాళికతో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి స్వచ్చమైన త్రాగునీరు అందిస్తున్నామని గుర్తు చేశారు. ఎన్నికలు వస్తుండటంతో ఖమ్మంలో కొందరు నాయకులు బయలుదేరారని వారికి ఎలాంటి అజెండా లేకుండా కేవలం స్వార్థ రాజకీయప్రయోజనాల కోసమే మాట్లాడుతున్నారని, కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. కొందరు.. కల్లబొల్లి మాటలు చెబితే నేడు మనకు 24గంటల కరెంట్, రైతులకు ఉచితంగా 24గంటల కరెంట్ వచ్చి ఉండేదా.. రైతు బంధు, రైతు భీమా వచ్చేదా.. పెన్షన్ లు, కళ్యాణలక్ష్మీ, షాదిముభారక్ ఇలా అనేక పథకాలు వచ్చేవా అని ప్రశ్నించారు. కేసీఅర్ ని గద్దె దింపుతా అని కొందరు పిచ్చికూతలు కుయడం హాస్యాస్పదంగా ఉందని, అసలు నువ్వు ఎంటి..? నీ స్థాయి ఏంటో చెప్పాలన్నారు. రానున్న ఎన్నికల్లో సీఎం కేసీఆర్ గారు మళ్ళీ గెలుస్తారని, హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఖమ్మం జిల్లా సస్యశ్యామలం అవుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో పేదలు ఇబ్బందులు పడుతున్నారని అంటున్న ఆ నాయకుడికి ఒక సవాల్ విసిరారు మంత్రి పువ్వాడ..

**- దమ్ముందా..? చర్చకు సిద్దమా..? పొంగులేటకి మంత్రి సవాల్**

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వలేదని ఆరోపణలు చేస్తున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చర్చకు వచ్చే దమ్ముందా.? ఇక్కడే టేకులపల్లిలో పేదలు నివాసం ఉంటున్నకేసీఆర్ టవర్ లోనే చర్చ పెడదాం.. దమ్ముంటే రా.. ఖమ్మం అభివృద్ధిపై నేను బహిరంగ చర్చకు సిద్దం.. నువ్వు సిద్దమా అని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సవాల్ విసిరారు. ఖమ్మంలో ఓ మహానుభావుడు అంటున్నాడు.. సీతారామ ప్రాజెక్ట్ పై మాట్లాడుతూ గోదావరి నీళ్లతో రైతుల కాళ్ళు ఎప్పుడు కడుగుతారు అని..? సమయం వస్తుందని వచ్చినపుడు తప్పకుండా అందరి కాళ్ళు కడుగుతామని స్పష్టం చేశారు. కానీ ఆ ఉద్రుతికి మీరు నిలబడగలరా...? చూసి తట్టుకోగలరా..? ఆ ఉదృతిలో మీరందరూ కొట్టుకొనిపోవడం ఖాయమన్నారు. పేదలందరు సంతోషంగా ఉన్నారని మీ కళ్ళకు ఎందుకు కనబడటం లేదో నాకైతే అర్ధం కాట్లేదన్నారు. ప్రభుత్వం చేస్తున్న అనేక అభివృద్ధి పనులను ఒక్కొక్కటిగా చూసుకుని ఎంత అద్భుతంగా అమలు అవుతున్నాయో చూసి ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా కంటి వెలుగు కార్యక్రమం అద్భుతంగా కొనసాగుతున్నాయని, బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూడాలంటే మీరు తప్పకుండా కంటి వెలుగులో పరీక్షలు చేసుకుని, మా ప్రభుత్వం అందిస్తున్న ఉచిత కళ్ళ అద్దాలు పెట్టుకొని చూడాలని కోరారు. ఖమ్మం ప్రజలందరికీ పూర్తి స్థాయిలో న్యాయం జరిగేదాకా ఖమ్మంను విడేది లేదన్నారు. ఎవరికి, ఎప్పుడు, ఎలా బుద్ది చెప్పాలో ప్రజలకు బాగా తెలుసునని వారే మీకు సమాధానం చెబుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, కలెక్టర్ వీ.పీ గౌతమ్,సుడా చైర్మన్ విజయ్, కార్పొరేటర్లు కర్నాటి కృష్ణా, మందడపు లక్ష్మీ మనోహర్, పల్లా రోజ్ లీనా, ఆళ్ళ నిరిషాఅంజిరెడ్డి, ఎస్.కె. మక్బూల్, మేడారపు వెంకటేశ్వర్లు, చామకూరి వెంకన్న, తహసిల్దార్ శైలజ, నాయకులు ఆర్జేసీ కృష్ణా తదితరులు ఉన్నారు.

# ఖమ్మంలో 'రష్మీ' సందడి

**మొదటి పేజీ తరువాయి..**



కుమార్ సోమవారం అట్టహాసంగా ప్రారంభించారు. ప్రముఖ నగల వ్యాపారి దుగ్గి శ్రీనివాసరావు నూతనంగా నిర్మించిన వెండి బంగారు ఆభరణాల షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమానికి జనం భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా టీవీ యాంకర్, కుమారి రష్మీ మాట్లాడుతూ.. సమాజంలో గౌరవంగా ఉండాలంటే బంగారం ఎంతో ముఖ్యమని, అటువంటి బంగారాన్ని ప్రతి ఒక్కరూ కొనుగోలు చేసి తమ సంపదను పెంచుకోవాలని అన్నారు. గత 25 సంవత్సరాలుగా వెండి బంగారు ఆభరణాల వ్యాపారం చేస్తున్న ప్రముఖ వ్యాపారి దుగ్గి శ్రీనివాసరావు సారధ్యంలో నూతనంగా జ్యూయలరీస్ షోరూంను నిర్మించడం అభినందనీయమని అన్నారు. నమ్మకానికి, నాణ్యతకు మారుపేరుగా ఉన్న 'లక్ష్మీ శ్రీనివాస జ్యూయలరీస్' మరో అడుగు ముందుకు వేసి ప్రజలు ముందుకు రావడం విశేషమన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ నగల వ్యాపారి దుగ్గి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కస్టమర్ల ఆశయాలకు, అభిరుచులకు అనుగుణంగా వేలాది డిజైన్లతో రూపొందించిన సరికొత్త వెండి, నగల ఆభరణాలు తమ షోరూంలో ఉన్నాయని అన్నారు. మీ సంపదను నగలపై పెట్టడం ద్వారా మరింత రెట్టింపు అయ్యే అవకాశం ఉందని కస్టమర్లకు విజ్ఞప్తి చేశారు. తాము ఇచ్చే ఆఫర్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నటి రష్మీ, నగల వ్యాపారి యాజమాన్య కుటుంబ సభ్యులతో కలిసి 'గున్నా గున్నా మామిడి' అనే పాటకు స్టెప్పులేసి ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. ఈ కార్యక్రమంలో జ్యూయలరీస్ షోరూం నిర్వాహకులు దుగ్గి శ్రీనివాసరావు, దుగ్గి లక్ష్మి, దుగ్గి అభినవ్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, వెండి బంగారు ఆభరణాల వ్యాపారుల సంఘం అధ్యక్షులు బందు సూర్యం, భద్రాద్రి బ్యాంకు చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి, పలువురు ప్రజా ప్రతినిధులు, నగర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.





# పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్ల పెన్నులు పంపిణీ

**కూసుమంచి మార్చి 13(విజయంన్యూస్)**

కూసుమంచి మండల పరిధిలోని జక్కేపల్లి గ్రామంలో సోమవారం జడ్పీఎస్ఎస్ హైస్కూల్లో పదవ తరగతి 20 మంది విద్యార్థులకు సోమిరెడ్డి నరసింహారెడ్డి జ్ఞాపకార్ధంగా వారి కుమారుడు సోమిరెడ్డి అర్జున్ రెడ్డి పాడ్లు, పెన్నులు, పెన్సిల్స్, పిల్లలకు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలకు సిద్ధమవుతున్న పదవ తరగతి పిల్లలకు ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పిల్లలు చదువుకొని పరీక్షలు రాయాలని అన్నారు. పిల్లలందరికీ ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నలబోలు మాధవి వెంకట్ రెడ్డి, రాయబారపు స్వాతి రమేష్, మార్కెట్ వైస్ చైర్మన్ కొత్త రామ్ రెడ్డి, ఎంపీటీసీ కందుల వెంకటనారాయణ, స్కూల్ హెచ్ఎం చిరంజీవి నాయుడు, ఉప సర్పంచ్ తంగేళ్ల ఉమా లక్ష్మణ్, గ్రామస్తులు ముకుంద రెడ్డి, నరసింహారెడ్డి, వెంకన్న, స్కూల్ టీచర్స్, తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల దాడికి బాలుడు మృతి

**మొదటి పేజీ తరువాయి..**

దాడి చేసిన అనంతరం స్థానికుల సమాచారంతో హుటాహుటిన, ఖమ్మంలోని, ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితిని గమనించిన వైద్యులు వెంటనే హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ కి తరలించాలని సూచించారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆర్టీసీ బస్సు నందు వెళుతుండగా సూర్యాపేట సమీపంలోని బస్సులోనే ఆ బాలుడు మరణించాడు. అక్కడ నుంచి ఆ బాలుడిని స్వ గ్రామానికి, తీసుకువచ్చి తల్లిదండ్రులు గ్రామ ప్రజలు అంత్యక్రియలు నిర్వహించారు. కుక్కల దాడికి మరణించిన ఆ బాలుడు ని చూసి గ్రామంలో విషాదఛాయలు, కలుముకున్నాయి, వీధిలో తిరుగుతున్న కుక్కలను చూసి గ్రామ ప్రజలు గ్రామ పిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నారు. వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి గ్రామంలో ఉన్న కుక్కలను వెంటనే నియంత్రించే విధంగా కృషి చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్రకు రాండీ

**మొదటి పేజీ తరువాయి..**

ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తమ శక్తిమేరకు తనతో నాలుగు అడుగులు వేసి కాంగ్రెస్ పార్టీకి జవసత్వాలు తీసుకొచ్చి మరింత బలోపేతం చేసేందుకు ముందుకు రావాలని భట్టి పిలుపునిచ్చారు. నీళ్లు, నిధులు, నియామకాలు, ఆత్మగౌరవం, తెలంగాణ లక్ష్యాలు కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని పాదయాత్రలో ప్రజలకు వివరిస్తామన్నారు. వచ్చే అసెంబ్లి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, తెలంగాణ లక్ష్యాలను నెరవేరుస్తామన్నారు.

**- మూడు బహిరంగ సభలు.**

పాదయాత్రలో భాగంగా మూడు భారీ బహిరంగ సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మంచిర్యాల, హైదరాబాద్ శివారుతో పాటు ఖమ్మంలో పాదయాత్ర ముగింపు సందర్భంగా భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రజల గుండెచప్పుడు అవసరాలు, ఆశయాలను కాంగ్రెస్ ఎజెండాగా మార్చుకుని ముందుకెళ్లుతుందని, పార్టీ చేస్తున్న పోరాటానికి ప్రగతిశీల ప్రజాస్వామిక వాదులు, మేధావులు, కవులు, కళాకారులు, తెలంగాణ కోసం పోరాడిన యోధులు తాను చేసే పాదయాత్రలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

**- భట్టి పాదయాత్ర కొనసాగే రూట్ మ్యాప్.**

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఈ నెల 16న చేపట్టే పాదయాత్ర ఉమ్మడి అదిలాబాద్ బోథ్ అసెంబ్లి నియోజక వర్గం నుంచి ప్రారంభం అవుతుంది. అక్కడి నుంచి ఖానాపూర్, అసిఫాబాద్, బెల్లంపల్లి, చెన్నూరు, మంచిర్యాల, ధర్మపురి, పెద్దపల్లి, హుజురాబాద్, హుస్నాబాద్, వర్దన్నపేట, వరంగల్ పశ్చిమ, స్టేషన్‌ఘన్‌పూర్, జనగాం, ఆలేరు, భువనగిరి, ఇబ్రాహీపట్నం, మహేశ్వరం, రాజేంద్రనగర్, చేవేళ్ల, షాద్‌నగర్, జడ్చర్ల, నాగర్ కర్నూల్, కల్వకుర్తి, దేవరకొండ, మునుగోడు, నల్లగొండ, నకిరెకల్, సూర్యాపేట, కోదాడ, ముదిగొండ, వైరా, సత్తుపల్లి, అశ్వారావుపేట, కొత్తగూడెం ఇల్లెందు, ఖమ్మం అసెంబ్లి నియోజక వర్గంలో యాత్ర కొనసాగుతుంది. అక్కడనే భారీ బహిరంగ సభను నిర్వహించనున్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు చావా వేణు, మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా, ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మినేని రమేష్, చింతకాని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు, బోనకల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాలి దుర్గారావు, ఎరుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, 5 మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# జిల్లాలో 'చడ్డీ గ్యాంగ్' తిరుగుతోంది

**దిశదశ లేని ముసుగు వీరులు తిరుగుతున్నరు**
**తిన్నింటి వాసాలు లెక్కపెట్టడం వారి నైజం**
**పెయిడేడ్ పెయిడ్ అర్టీస్టులతో సీఎంపై విమ్మర్శలు చేస్తున్నారు**
**సీఎం కేసీఆర్ చరిత్ర మాసిపోయేది కాదు**
**పొంగులేటిపై మండిపడిన ఎమ్మెల్సీ తాతామధు, ఎమ్మెల్యే సండ్ర**



**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

జిల్లాలో దశదిశలేని చడ్డి గ్యాంగ్ ఒక్కటి తిరుగుతుందని, ఆ గ్యాంగ్ పట్ల ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్సీ, జిల్లా పార్టీ అధ్యక్షుడు తాతామధుసూదన్ ఆరోపించారు. ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, జడ్పీ చైర్మన్ కమల్ రాజ్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం వచ్చేందుకు ప్రధానమైన కారణం బిజెపి నాయకులే వారే తెలంగాణను సాధించారా..? అంటూ వ్యాఖ్యానించిన శ్రీనివాస్ రెడ్డికి ఏమాత్రమైన సిగ్గుందా? అని ప్రశ్నించారు. తన రాజకీయ ప్రయోజనాల కోసం ఎటువంటి వ్యాఖ్యలైన చేస్తారా ?అని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహెూన్నతమైన వ్యక్తిపై నిందలు వేసే స్థాయి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డికి లేదంటూ హెచ్చరించారు. పేడ్ ఆర్టిస్టులతో ముఖ్యమంత్రి కెసిఆర్ పై, బిఆర్ఎస్ ప్రభుత్వం పై, బిఆర్ఎస్ పార్టీ నాయకులపై తప్పుడు ప్రచారాలు చేయిస్తున్న శ్రీనివాస్ రెడ్డి భవిష్యత్తులో అంతకంత అనుభవించే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ బలంగా ఉందని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీపై, ముఖ్యమంత్రి కెసిఆర్ పై అవాకులు చావాకులు పేలుతున్న ఈ చౌకబారు నాయకులకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు శాశ్వతంగా చరమగీతం పాడనున్నారని తెలిపారు. టీడీపీ నుంచి వచ్చినోళ్లకు పదవులిచ్చార పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అంటున్నారని, మీరే పార్టీలో నుంచి వచ్చారో తెలుసా..? అని ప్రశ్నించారు. వైఎస్ఆర్ పార్టీ నుంచి వచ్చినోళ్లకే కదా సీఎం కేసీఆర్ టిక్కెట్లు ఇచ్చింది, మీ నాయకులే కదా టీఆర్ఎస్ నుంచి పోటీ చేసింది. మరీ ఇప్పుడేందుకు ఆ మాటలోస్తున్నాయని అన్నారు. పులితోలు కప్పుకున్నంతమాత్రన పులి అవుతారా..? నీకు ఉన్నదేంటి..? డబ్బులుతప్పా.. అని విమ్మర్శించారు. సీఎం కేసీఆర్ ఏం అన్యాయం చేసిండు అని పదేపదే అనడం హస్యాస్పదంగా ఉందని, అందరికంటే అప్యాయంగా చూసుకున్నది నిన్నోక్కడ్నే అని గుర్తు చేశారు. కానీ తిన్నింటి వాసాలు లెక్కపెట్టావు అంటూ పొంగులేటిపై ద్వజమెత్తారు. అసరా ఇచ్చిన సీఎం కేసీఆర్ పై పెయిడేడ్ పెయిడ్ అర్టిస్టులతో విమ్మర్శలు చేయిస్తున్నారని, అది మానుకొండి.. లేకుండా బుద్ది చెబుతామని హెచ్చరించారు. పాలేరు నియోజకవర్గంలో జరిగిన సభలో మాట్లాడుతూ మేము బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించడమే లక్ష్యం అంటూ ప్రకటించారని, ఈ లక్ష్యం 2018లోనే నేరవేరింది కదా..? అనిప్రశ్నించారు. పార్టీ బీఆర్ఎస్.. ఓట్లేయించేంది కాంగ్రెస్ కంటూ విమ్మర్శించారు.నీకు దమ్ముంటే 2023లో ఒంటిరగా పోటీ చేయాలని ప్రశ్నించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలోని అన్ని స్థానాలలో బిఆర్ఎస్ పార్టీ విజయ డంకా మోగించడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ: సత్తుపల్లి నియోజకవర్గం వేదికగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయంటూ, గత కొద్ది రోజులుగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యవహరిస్తున్న వ్యవహార శైలితో శ్రీనివాస్ రెడ్డి పై నమ్మకం పెట్టుకున్న నాయకులు అయోమయానికి గురవుతున్నారని, ఒంటరిగా ముఖ్యమంత్రి కేసీఆర్ ని తన ఆర్థిక బలంతో ఢీకొనాలని పగటి కలలు కంటున్న శ్రీనివాస్ రెడ్డి ఏ అర్హత తో ప్రజా క్షేత్రంలో పోరాడుతారని ప్రశ్నించారు. కేవలం తనకున్న ఆర్థిక బలంతోనే రాజకీయాలు చేస్తున్నారని ఈ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఉన్న గుర్తింపు ఏమిటో చెప్పగలరా? అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తన సంక్షేమ పథకాలతో అభివృద్ధిని అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఎలా పడితే అలా నోరు ఉంది కదా అని మాట్లాడుకుంటూ పోతే ఊరికినే ప్రసక్తే లేదని తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడే ఏ వ్యక్తి అయినా సరే తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న రైతుబంధు పథకానికి, షాదీ ముబారక్- కళ్యాణ లక్ష్మి పథకానికి, ఆసరా పింఛన్ లకి, మిషన్ భగీరథ మిషన్ కాకతీయ అద్భుతమైన పథకాలకు వ్యతిరేకులగా జిల్లావాసులు భావిస్తున్నారని, జిల్లాలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన సంక్షేమం ఏమిటో తెలుసుకోవాలని శ్రీనివాస్ రెడ్డికి ఉంటే తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలని హితవు పలికారు. శ్రీనివాస్ రెడ్డి ఏ పార్టీలో చేరిన కూడా బిఆర్ఎస్ పార్టీకి వచ్చే నష్టమేమీ లేదని స్పష్టం చేశారు. జడ్పీ చైర్మన్ కమల్ రాజ్ మాట్లాడుతూ: మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్న మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన అంతరాత్మని ప్రశ్నించుకోవాలని హితవు పలికారు. 75 ఏళ్ల వసంతాలు పూర్తి చేసుకున్న స్వతంత్ర భారతదేశంలో ఏ ప్రభుత్వం అయినా దళితుల గురించి ఆలోచించిందా ? అని ప్రశ్నించారు. యావత్ భారత దేశంలోనే దళితుల కోసం ఎవరైనా ఆలోచించారా? ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల ఆత్మగౌరవం కు అర్థం పట్టే విధంగా దళిత బంధువు కార్యక్రమానికి శ్రీకారం చుట్టూతే అది చూసి ఓరువని కొంతమంది మతిభ్రమించి ఇలా మాట్లాడడం దళితులపై వారికున్న ఆలోచనలకు నిదర్శనమని తెలిపారు. రానున్న సావిత్రిగా ఎన్నికల్లో గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ కి ఖమ్మం జిల్లాలోని దళితులంతా బ్రహ్మరథ పట్టి తమ హక్కును చేర్చుకోబోతున్నామని తెలిపారు. కేవలం దళితులు ప్రాధాన్యత ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గం ప్రయత్నం చేస్తున్న శ్రీనివాస్ రెడ్డికి సరైన సమయంలో సరైన విధంగా జిల్లా ప్రజలు గుణపాఠం చెప్పడం ఖాయమని హెచ్చరించారు. డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం మాట్లాడుతూ: సత్తుపల్లి నియోజకవర్గం లో ఆత్మీయ సమ్మేళనం లో మాట్లాడిన మువ్వ విజయ్ వ్యాఖ్యలు వింటే నవ్వొస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఉమామహేశ్వరరావు, జిల్లా రైతు సమితి సమన్వయ అధ్యక్షులు నల్లమల్ల వెంకటేశ్వర్లు, జిల్లా యువజన అధ్యక్షులు చింతనిప్పు కృష్ణ చైతన్య, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఖమర్ తదితరులు పాల్గొన్నారు.

## దృష్టి లోపం లేని తెలంగాణే

# ప్రభుత్వ ధ్యేయం

**- కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

**ఖమ్మంప్రతినిధి,మార్చి,13 (విజయం న్యూస్):**

దృష్టి లోపం లేని తెలంగాణే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఖమ్మం కార్పోరేషన్ 14వ డివిజన్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కంటి వెలుగు శిబిరాన్ని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్‌తో కలసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దృష్టి లోపాలను నివారించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెండవ విడుత కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టి విజయవంతంగా అమలు చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ జనవరి 19వ తేదీన లాంఛనంగా ప్రారంభించిన ఈ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా 100 రోజుల పాటు 55 బృంధాలతో విజయవంతంగా కొనసాగుతున్నదని, జూన్ వరకు నిర్వహించే రెండవ విడుత కంటి వెలుగులో జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఉన్న వైద్య బృందాలు పర్యటించి ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి కళ్ళజోళ్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కంటి వెలుగు వైద్య శిబిరాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని,



శిబిరాలకు వచ్చిన ప్రజలకు వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి వారికున్న దృష్టిలోపాన్ని బట్టి రీడిరగ్ గ్లాసులను పంపిణీ చేస్తున్నారన్నారు. దూరపు చూపు సమస్య ఉన్న వారికి ప్రిస్‌కిప్షన్ కళ్ళజోళ్లను ఇండెంట్ పెట్టడం జరుగుతుందన్నారు. వీటితో పాటు విటమిన్ ఏ, డీ, బీ కాంప్లెక్స్ మాత్రలు, కండ్లల్లో వేసుకోవడానికి చుక్కల మందును అందజేస్తున్నారన్నారు. శిబిరాలు నిర్వహిస్తున్న ప్రతి చోట



ప్రజలు కంటి పరీక్షలు చేయించుకుంటున్నారని, ఎవ్వరూ దృష్టిలోపం లేకుండా మంచి చూపుతో ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టిందన్నారు. ఈ సందర్భంగా మంత్రి పరీక్షలను నిర్వహించిన అనంతరం వారికి కళ్ళఅద్దాలను పంపిణీ చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ మాలతీ మాట్లాడుతూ ఇప్పటి వరకు కంటి వెలుగు శిబిరాల నిర్వహణ, కళ్ళజోళ్ళ పంపిణీ వివరాలు అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, డి.సి.సి.బి. చైర్మన్ కూరాకుల నాగభూషణం, కార్పొరేటర్లు కర్నాటి కృష్ణా, కూరాకుల వలరాజ్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ క్రిష్ణలాల్, వైద్యులు బాలకృష్ణ, సంధ్యారాణి, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలి-సీపీఎం

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

ఖమ్మం నియోజకవర్గంలో 8 వేల డబుల్ బెడ్ రూం ఇళ్లకు గాను, ఇప్పటికీ కేవలం 2100 ఇళ్లు మాత్రమే లబ్దిదారులకు ఇచ్చారని, వెంటనే నిర్మించి అర్హులైన వారికి అందరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్ డిమాండ్ చేశారు.




సోమవారం రమణగట్ట ప్రాంతంలో సీపీఎం పార్టీ టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో పాదయాత్ర జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఖమ్మం నియోజకవర్గంలో వేల సంఖ్యలో సొంత స్థలం లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు, అద్దెల రూపంలో వేల రూపాయలు ఖర్చు పెడుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా వెంటనే డబుల్ బెడ్ రూం ఇళ్లు త్వరగా నిర్మించి లబ్దిదారులకు అందజేయాలని కోరారు. సొంతం స్థలం వున్నవారికి ఇల్లు కట్టుకోవడానికి ఐదు లక్షలు రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ఫలితంగా ప్రజలు మరింత ఆర్థిక కష్టాల్లో వున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ విధానాలు ఫలితంగా పెట్టుబడిదారులు మరింతా కార్పొరేట్ శక్తులుగా ఎదిగారని, ప్రజలు మాత్రం తమ జీవితాలకు సరైన భద్రత లేక ఇబ్బందులు పడుతున్నారు అని తెలిపారు. మోడీ విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 5 ఛలో డిల్లీ కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు నర్రా రమేష్, నరకంటి కుమారి, పి వాసు, ఎస్ కె.బిబీ, సత్యం, రాధ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్‌కు ధీటుగా పేదలకు నాణ్యమైన విద్యను అందిస్తాం..

## - ఖమ్మం నగరం 10వ డివిజన్ ప్రాథమిక పాఠశాలలో రూ.43లక్షలు, -19వ డివిజన్ ప్రాథమిక పాఠశాలలో రూ.26.06 లక్షలతోచేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి పువ్వాడ

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

తెలంగాణలో నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ "మన బస్తీ మన బడి- మన ఊరు మన బడి" కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, కార్పొరేట్‌కు ధీటుగా నాణ్యమైన విద్యను ప్రతి పేదవాడికి అందిస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. "మన బస్తీ-మన బడి' కార్యక్రమంలో భాగంగా ఖమ్మం కార్పోరేషన్ 10వ డివిజన్ ఇందిరా నగర్ ప్రాథమిక పాఠశాలలో రూ.43 లక్షలు, 19వ డివిజన్ సంభాని నగర్ లోని ప్రాథమిక పాఠశాలలో రూ.26.06 లక్షలు.. మొత్తం రూ.69.06 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ వీపీ. గౌతమ్, మేయర్ పునుకొల్లు నీరజతో కలిసి మంత్రి పువ్వాడ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ గారు'మన ఊరు-మన బడి' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని మంత్రి పువ్వాడ అన్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను చేరువ చేయాలనే సంకల్పంతో కార్యక్రమం ముందుకు సాగుతోందన్నారు. పాఠశాలల అభివృద్ధి విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేసినట్లు అవుతుందన్నారు. మొదటి విడతలో ఎంపిక చేసిన ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, ఫ్లోరింగ్, ఫాల్ సీలింగ్, హ్యాండ్ వాష్, సంప్, టైల్స్, డ్యూయల్ డెస్క్ లు, గ్రీన్ చాక్ బోర్డులు, డిజిటల్ పరికరాలు, కంపౌండ్ వాల్, డైనింగ్ హాల్, కిచెన్ షెడ్ వంటి మొత్తం 12 రకాల ఆభివృద్ధి పనులు పూర్తి చేయడం జరిగింది అన్నారు. పాఠశాలలపై పెట్టేది ఖర్చు కాదని, పెట్టుబడి మాత్రమేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో సమూల మార్పులు తీసుకొస్తోందని, ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చే ప్రణాళికలకు ప్రభుత్వం రూపకల్పన చేసి అమలు పరుస్తుందన్నరు. బడి పిల్లల భవితకు బంగారు బాటలు నిర్మించాలని ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు దృఢంగా సంకల్పించారని అన్నారు.



# వరి పంటలను పరిశీలించిన మండల వ్యవసాయధికారి ఏ. నరసింహ రావు



**ఏన్కూర్, మార్చి 13 (విజయం న్యూస్)**

తిమ్మరావు పేట గ్రామంలో వరి పంటలను మండల వ్యవసాయధికారి ఏ. నరసింహ రావు పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అగ్గి తెగులు మరియు పొటాష్ లోపాలను గుర్తించి, నివారణ చర్యల గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.దీనికి గాను అగ్గి తెగులుకి ట్రైసైక్లజోల్ -120%స్త్ర%/ఎకరం లేదా మాన్కోజెబ్ -780జీ ఎకరం ,పొటాష్ లోపానికి గాను 30కేజీ పొటాష్/ఎ కరం పిచికారి చేసుకోవాలని రైతులకి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రవి కుమార్ ,రైతులు ఎల్లయ్య ,పురం నరసింహ రావు, బొడ నాగమణి పాల్గొన్నారు.

# ఆర్ఆర్ఆర్ మూవీకీ ఆస్కార్ రావటం పట్ల సంబరాలు..

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

తెలుగు సినిమాకి ఆస్కార్ అవార్డులు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపిన ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు అవార్డు అందుకున్న చిత్ర యూనిట్ అందరికీ పేరుపేరునా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంబరాలలో డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఉమామహేశ్వరరావు, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కృష్ణ చైతన్య, జిల్లా రైతు సమన్వయ అధ్యక్షులు నల్లమల్ల వెంకటేశ్వర్లు, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఖమార్ తదితరులు పాల్గొన్నారు.

### చిత్ర బృందానికి హృదయపూర్వక అభినందనలు తెలిపిన మంత్రి పువ్వాడ.

భారతీయులందరూ గర్వపడేలా ఆస్కార్ వేదికపై ఆస్కార్ పురస్కారాన్ని స్వీకరించిన'ఆర్.ఆర్.ఆర్.' చిత్ర సంగీత దర్శకులు ఎం.ఎం.కీరవాణికి, గీత రచయిత చంద్రబోస్ కి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ వార్తను చూడగానే ఎంతో సంతోషించాను. ఆస్కార్ బెస్ట్ ఒరిజినల్ సాంగ్ గా నిలిచిన ఆర్ఆర్ఆర్ చిత్రంలో 'నాటు నాటు...'గీతం కు ఆస్కార్ లో స్థానం దక్కడం పట్ల తెలుగు చలనచిత్ర రంగం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించిందన్నారు. ఆ హుషారు ఈ రోజు ఆస్కార్ వేదిక మీద రెట్టించిన ఉత్సాహంతో కనిపించింది. ఈ వేదికపై ఈ గీతాన్ని ప్రదర్శించడంతోపాటు... అవార్డు పొందటం ద్వారా భారతీయ సినిమా స్థాయి మరో స్థాయికి చేరిందని, ఇంతటి ఘనత పొందేలా'ఆర్.ఆర్.ఆర్.' చిత్రాన్ని రూపొందించిన దర్శకులు ఎస్.ఎస్.రాజమౌళికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆ చిత్రంలో కథానాయక పాత్రల్లో ఒదిగిపోయిన జూ.ఎన్.టి.ఆర్, రాంచరణ్ గాయకులు రాహుల్ సిప్లిగంజ్, కాలభైరవ, నృత్య దర్శకులు ప్రేమ్ రక్షిత్, చిత్ర నిర్మాత డి.వి.వి.దానయ్యలకు అభినందనలు తెలిపారు. ఆర్ఆర్ఆర్ చిత్రానికి దక్కిన ప్రఖ్యాత ఆస్కార్ అవార్డుతోపాటు పలు అంతర్జాతీయ పురస్కారాలు భారతీయ దర్శకులు, నటులు, రచయితలకు స్ఫూర్తినిస్తుందన్నారు.

### తెలుగు చిత్ర పరిశ్రమ చరిత్ర సృష్టించింది..టీమ్‌కు నామ అభినందనలు

ఆర్ఆర్ఆర్ చిత్రానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రపంచ అత్యున్నత ఆస్కార్ పురస్కారం లభించడం భారత దేశానికి, ముఖ్యంగా తెలంగాణా చిత్ర పరిశ్రమకు ఎంతో గర్వ కారణమని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ప్రశంసించారు. ఈ అవార్డు మరిన్ని అంతర్జాతీయ పురస్కారాలు సాధించేందుకు. స్ఫూర్తినిస్తుందన్నారు. ఈ అవార్డు తెలుగు సినీ రంగంలో సరికొత్త చరిత్రను సృష్టించిందని పేర్కొన్నారు. ఇది భారతావనికి, తెలుగు సినిమా కి నవోదయమేనని అన్నారు. ఆస్కార్ వేదికపై దేశం గర్వించేలా ఆస్కార్ అవార్డును స్వీకరించిన చిత్ర సంగీత దర్శకులు ఎం.ఎం. కీరవాణికి, 'నాటు నాటు' గీత రచయిత చంద్రబోస్ కు, చిత్ర దర్శకులు రాజమౌళి కి నామ ప్రత్యేకించి అభినందనలు తెలిపారు. ఈ అవార్డుతో భారత్ ముఖ్యంగా తెలంగాణ కీర్తి ప్రతిష్టలు ప్రపంచం నలుమూలల ప్రతిధ్వనించేలా చేశారని పేర్కొన్నారు.

### ట్రిబుల్ ఆర్‌కి ఆస్కార్ రావడం పట్ల పొంగులేటి హర్షం

అందరి గుండెల్లో పాటను 'నాటు' కుంటూ పోయి... తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచమంతా గర్వించే స్థాయికి తీసుకువెళ్లి ఆస్కార్ అవార్డుకు అర్హత సాధించిన ట్రిబుల్ ఆర్ సినిమా టీం కి ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అభినందనలు తెలిపారు.

### నాటునాటుకు ఆస్కార్ రావడం హర్షనీయం: ఎంపీ రవిచంద్ర

నాటునాటు పాటకు బెస్ట్ ఒరిజినల్ సాంగ్ విభాగంలో ఆస్కార్ పురస్కారం రావడం పట్ల రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హర్షం వ్యక్తం చేశారు.ఇది తెలుగు చిత్ర పరిశ్రమకే కాకుండా యావత్ భారతీయ చిత్ర పరిశ్రమకు గర్వకారణమని ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. ఈ పాట రచయిత జయశంకర్ భూపాలపల్లికి చెందిన చంద్రబోసు, ఇది పాడిన హైదరాబాద్ నగర వాసి రాహుల్ సిప్లిగంజ్ లకు రవిచంద్ర ప్రత్యేకంగా శుభాభినందనలు తెలిపారు.

# పొంగులేటి మాటలు హాస్యాస్పదం

## - పురపాలక చైర్మన్ కూసం మహేష్



**(సత్తుపల్లి-విజయం న్యూస్):**

మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ అన్నారు. సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు రఫీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కూసంపూడి మాట్లాడుతూ, నిన్నటి వరకు మంచి పథకాలుగా కీర్తించిన మీరు, నేడు అవే పథకాలను విమర్శించడం విడ్డూరంగా ఉందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు పథకాలను ,తమరే 80 శాతం వరకు నియోజకవర్గంలో పనులు చేపించారని తెలియజేశారు. సత్తుపల్లి నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పథకం అందని ఇల్లు లేదని ,మీరు వస్తే ఇంటింటికి తిప్పి చూపిస్తామన్నారు. కెసిఆర్ సారధ్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దినదినాభివృద్ధి చెందుతుందని, అన్నింటికీ వంకలు పెడితే, మీరు తీసుకున్న గోతిలో మీరే పడతారని సూచించారు. మీ పదవుల కోసం మాయమాటలు చెప్పవద్దని, మీకు పార్టీ లేదు ,సరైన దిశ నిర్దేశం లేదని ,మీరా కేసీఆర్ ని విమర్శించేదని, ముందు మీరు ప్రజలకు ఏం చేస్తారో చెప్పి, అప్పుడు ఆత్మీయ సమ్మేళనాలు పెట్టాలని అప్పటివరకు నోరు అదుపులో పెట్టుకుంటే మంచిదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ హరికృష్ణారెడ్డి, డిసిసిబి డైరెక్టర్ కృష్ణయ్య, మండల అధ్యక్షుడు యాగంటి శ్రీను, పట్టణ పార్టీ అధ్యక్షుడు రఫీ, ప్రధాన కార్యదర్శి మల్లూరి అంకమరాజు, పెనుబల్లి, వేంసూరు మండలాల అధ్యక్షులు కనగాల వెంకటరావు, పాల వెంకటరెడ్డి, నీలాద్రి దేవస్థానం చైర్మన్ వెంకటేశ్వరరావు, వార్డు కౌన్సిలర్లు కంటే నాగలక్ష్మి, మట్టా ప్రసాద్, చాంద్ పాషా ,అద్దంకి అనిల్, ప్రవీణ్, రఘు, బి.ఆర్.ఎస్ నాయకులు వనమా వాసు, మోరంపూడి ప్రసాద్, మోరంపూడి ప్రభాకర్, నడ్డి ఆనందరావు, అబ్దుల్లా, దొడ్డాకుల గోపాలరావు, పంతంగి సాంబ, బెల్లంకొండ రాము, నరుకుళ్ళ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఘనంగా కల్వకుంట్ల కవితమ్మ పుట్టిన రోజువేడుకలు

## - కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేసిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**



ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితమ్మ పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పుట్టినరోజు సందర్భంగా ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అధ్యక్షన ఘనంగా పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. పుట్టినరోజు వేడుకల్లో భాగంగా సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, జడ్పీ చైర్మన్ కమల్ రాజ్ తో కలిసి జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ కేక్ కటింగ్ నిర్వహించి ఎమ్మెల్సీ కవితకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఉమామహేశ్వరరావు, జిల్లా రైతు సమితి సమన్వయ అధ్యక్షులు నల్లమల్ల వెంకటేశ్వర్లు, జిల్లా యువజన అధ్యక్షులు చింతనిప్పు కృష్ణ చైతన్య, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఖమర్ తదితరులు పాల్గొన్నారు.



## వివోఏలకు ఉద్యోగ భద్రతతో పాటు కనీస వేతనం కల్పించాలి

### డిమాండ్లతో కూడిన టోకెన్ సమ్మె నోటీస్ అందించిన సంఘ సభ్యులు

### వివో ఏలను సెర్ప్ సంస్థలో ఉద్యోగులుగా గుర్తించాలి

**చంద్రుగొండ మార్చి 13 (విజయం న్యూస్):**

మండలంలో వివిధ గ్రామ సమైక్యలలో పనిచేయుచున్న 24 మంది సిఐటియు ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది దీనిలో భాగంగా అధ్యక్షులుగా ఎస్టి అమీనా ఉపాధ్యక్షులుగా నరేష్ కార్యదర్శిగా ఎస్కే కమల్ కోశాధికారిగా సిహెచ్ శివలక్ష్మి సహాయ కార్యదర్శిగా పి.సునీత నియమిస్తూ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షురాలు మాట్లాడుతూ గ్రామాలలో సంఘాలను పట్టిష్ట వంతంగా తయారు చేయటానికి వివోఏలు ఎంతగానో కృషి చేస్తున్నారని అయినప్పటికీ మాకు ఎటువంటి ఉద్యోగ భద్రత గాని సర్ఫ్ సంస్థలు ఉద్యోగులుగా గుర్తించకపోవడం జరిగిందని ఇకనుండి వివోఏలను సేర్ఫ్ సంస్థలు ఉద్యోగులుగా గుర్తిస్తూ గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతి వివోఏకు నెల జీతాలు చెల్లించాలని అదేవిధంగా వివోఏల వేతనం 26 వేలకు తగ్గకుండా ప్రభుత్వం జి.ఓ తీసుకురావాలంటూ డిమాండ్లతో కూడిన అదేవిధంగా గ్రామ సంఘాలకు మహిళా సంఘాలకు లైవ్ మీటింగ్ రద్దు చేయాలంటూ అదే విధంగా అర్హులైన వివో సీసీలుగా గుర్తించాలని అదేవిధంగా మార్చ16,17,18 తేదీలలో టోకెన్ సమ్మె చేస్తున్నట్లు తదితర డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసును ఏపిఎం సంతోష్ కుమార్‌కు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివోఏలు కంచర్ల సీత, సక్కుబాయి ప్రభావతి, స్వరూప, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**చంద్రుగొండ, మార్చి13 (విజయం న్యూస్ ):**

ఇంటర్మీడియట్ పరీక్షల ఏర్పాట్లు పూర్తి అయినట్లు ఇంటర్ పరీక్షల చీఫ్ సూపరిండెంట్ కె. సర్వేశ్వరరావు అన్నారు. సోమవారం స్థానిక కస్తూర్బాగాంధీ బాలికల వసతిగృహం నందు ఏర్పాటు చేసిన పరీక్షల కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఏర్పాట్ల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పరీక్షా కేంద్రంలో 230 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని, వీరు ఈ నెల 15 నుండి పరీక్షలు వ్రాయనున్నారన్నారు. ఉదయం 8:30 నిముషాల కల్లా పరీక్షా కేంద్రానికి రావాలన్నారు. 9 గంటల పరీక్ష ప్రారంభమై. 12 గం:కు ముగుస్తాయన్నారు. పరీక్షా కేంద్రంలోని సెల్ఫోన్స్, ఇతర ఎలక్ట్రానిక్స్ యంత్రాలకు అనుమతి లేదన్నారు. ఈ కార్య క్రమంలో ఆయన వెంట డిపార్ట్మెంటల్ అధికారి కె.రవీంద్రబాబు, కెజిబివి స్పెషలాఫీషర్ కాంతకుమారి, తదితరులున్నారు.

## కరాటే పోటీలో బాలికల ప్రతిభ

**ఏన్కూర్, మార్చి 13 (విజయం న్యూస్)**



ఏన్కూరు ఖమ్మం వర్తక సంఘ భవనంలో ఆదివారం జరిగిన జిల్లాస్థాయి కరాటే పోటీల్లో ఏన్కూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు అత్యంత ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించారు. కరాటే పోటీల్లో గెలుపొందిన బాలికలను సోమవారం ప్రధానోపాధ్యాయురాలు సుభాషిని. కరాటే మాస్టర్ శ్రీకాంత్ ఉపాధ్యాయులు చంద్రిక సత్యవతి నిర్మల లత అన్నపూర్ణ అనితలు అభినందించారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పొంగులేటి పర్యటన



ఖమ్మం/కొత్తగూడెం-(విజయం న్యూస్)

ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలు, ఖమ్మం రూరల్ మండలం కోదాడ క్రాస్ రోడ్ లోని మణికంఠ నగర్ కాలనీ, గొల్లగూడెం, రెడ్డిపల్లి, కాచిరాజుగూడెం, చిన్నతండా, ఖమ్మం నగరంలోని జి.యం.ఆర్ ఫంక్షన్ హాల్, జీ.ఆర్.ఆర్ శ్రీనివాసం, తల్లాడ మండలంలోని వెంకటగిరి, దమ్మపేట మండలంలోని అంకపాలెం తదితర ప్రాంతాల్లో జరిగిన పలు శుభ కార్యాక్రమాల్లో పాల్గొన్నారు. పట్టువస్త్రాలను కానుకగా సమర్పించి దీవెనలు అందజేశారు. పలు దేవాలయాల్లో జరిగిన ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పలు కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు.

**- తల్లాడలో పర్యటించిన పొంగులేటి**

ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తల్లాడ మండలంలో సోమవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా తల్లాడ లో నూతనంగా ఏర్పాటు చేసిన వి.ఎస్ జ్యూయలరీ షాప్ ను ప్రారంభించారు. నిర్వాహకులకు అభినందనలు



తెలిపారు.

**లక్ష్మీదేవిపల్లి మండలంలో పొంగులేటి పర్యటన**

ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి కొత్తగూడెం నియోజకవర్గంలోని లక్ష్మీదేవిపల్లి మండలంలో సోమవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా మండలంలోని ఎదురుగడ్డ, హేమచంద్రాపురం, కారుకొండ, తెలగరామవరం, సీతారామపురం, వేపలగడ్డ, లాలు తండా, హమాలీ కాలనీ, చాతకొండ, సాటివారిగూడెం, డ్రైవర్కాలనీ, శ్రీనగర్ కాలనీ తదితర గ్రామాలను సందర్శించారు. ఆయా గ్రామాల్లో ఇటీవల చనిపోయిన పలువురు వ్యక్తుల కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని, వివిధ ప్రమాదాల్లో గాయపడిన కొందరిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక సాయాలను అందజేశారు. పలు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇటీవల వివాహం చేసుకున్న పలువురు నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. అదేవిధంగా పలు దేవాలయాలు, చర్చిలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట ఊకంటి గోపాలరావు, తూము చౌదరి, ఆళ్ళ మురళి, చీకటి కార్తీక్, మహ్మద్ గౌస్ పాషా, పూనెం శ్రీనివాస్, తాండ్ర నాగబాబు, ఆయూబ్ ఖాన్, దేవరగట్ల ప్రసాద్, మతిన్, సర్పంచ్ లు బండా వెంకటేశ్వర్లు, చింతా సుజాత, సేవ, శ్రీను, ఎంపీటీసీ భద్రమ్మ, ఉప సర్పంచ్ లు తాటి బాలకృష్ణ, నర్సింహారావు, సత్యనారాయణ రెడ్డి, బాల పాసి, మాధవ్, దుర్గారాశి సతీష్, కలకోటి రాజు, నిరంజన్ రెడ్డి, పండు, రామ్, కిరణ్, అజయ్ పాల్గొన్నారు.

# సిపిఎం చైతన్య యాత్రకు పిలుపు

**సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకుడు సూరి కృష్ణారెడ్డి**

**ములుగు/నూగురు వెంకటాపురం/మార్చి 12/ (విజయం న్యూస్)**

భారతీయ జనతా పార్టీ కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం అఖిల భారత కమిటీ ఆధ్వర్యంలో వెంకటాపురం మండల కేంద్రంలో ఈ నెల 19న జరిగే చైతన్య యాత్రను జయప్రదం చేయాలంటూ ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు సూరి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. వెంకటాపురం లోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు కట్టబెడుతూ, పేదల సొమ్మును అంబానీ, అదానీలకు ముట్ట చెబుతుందని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం గ్యాస్ ధరలు విపరీతంగా పెంచుతూ పేదల నడ్డి విరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ మానవ



అభివృద్ధి ఆకలి సూచికలో 141 స్థానంలోకి, విద్యలో 30వ స్థానంలోకి దేశం దిగజారిందని మోడీ పాలననూ హెద్దేవా చేశారు. నల్లధనం పంపిణీ ఏమైందని ప్రశ్నించారు. ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసే ఆలోచన ను మరచి ఆ పథకానికి రెండు లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రమాదకరమైన విద్యుత్ చట్టాన్ని అమలు చేయాలని చూస్తే సహించేది లేదన్నారు. మోడీ విధానాలతో ప్రతి సంవత్సరం వేల సంఖ్యలో రైతులు ఆత్మహత్యలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.భాష పేరుతో హిందీ సంస్కృతిని రుద్దుతూ, హిందూ యాత్ర మసాలా పై దాడులు చేయిస్తున్నారని విమర్శించారు.బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తుందని, మీడియా, సోషల్ మీడియాలో భావ ప్రకటన వ్యక్తం చేసే వారిపై అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టడం సరికాదన్నారు.పోరాడి సాధించుకున్న రిజర్వేషన్లు మోడీ ప్రభుత్వం నీరుగాస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల అమ్మడం సరికాదంటూ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రెడ్డి సాంబశివ, గ్యానం వాసు, వంక రాములు, మండల కమిటీ సభ్యులు గుండమల్ల ప్రసాద్, పర్శిక రాంబాబు, కట్ల నరసింహాచారి,చిట్టెం ఆదినారాయణ, కృష్ణ, నరసింహారావు, మాణిక్యం శివాజీ, శ్రీలత ,భారతి, తదితరులు పాల్గొన్నారు

## ఓణీల వేడుకకు హాజరైన బిఆర్ఎస్ నాయకులు

**కారేపల్లి మార్చి13 (విజయం న్యూస్):**

కారేపల్లి మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ ఈసం నర్సయ్య కూతురు ఓణీల వేడుకకు హాజరై ఆశీర్వదించిన మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, సొసైటీ వైస్ చైర్మన్ ధరవత్ మంగిలాల్, ఎంపీటీసీలు ధారవత్ పాండ్య నాయక్, బాణోత్ రమేష్, మూడ్ జ్యోతి, సర్పంచ్ ఆదినారాయణ, నాయకులు అజ్మీర వీరన్న, సంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, సొసైటీ డైరెక్టర్ మర్శకట్ల రోశయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేశ్, కార్యాలయం ఇంచార్జి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## పురుగుల మందు తాగి మహిళా మృతి

### ఇద్దరిపై కేసు నమోదు

**కారేపల్లి మార్చి13 (విజయం న్యూస్):**

కారేపల్లి మండలంలోని దుబ్బ తండాకి చెందిన తెజావత్ కవిత వయసు 36 అనే మహిళ పురుగుమందు తాగి ఆత్మహత్య పాల్పడింది. పోలీసుల కథనం ప్రకారం దుబ్బ తండ గ్రామానికి చెందిన తేజావత్ కవితకు, అదే గ్రామానికి చెందిన బాణోత్ పాంటీ అనే మహిళకు ఈనెల మార్చి 8వ తేదిన స్వల్ప వివాదం కాగా ఆదివారం మధ్యాహ్నం అదే గ్రామానికి చెందిన తండా పెద్దమనిషి ఆంగోతి శ్రీరామ్ ఇరువురిని పిలిపించి తేజావత్ కవిత, ప్యాంటి పై దాడికి పాల్పడినందుకు 50వేలు దండగ కట్టాలని చెప్పడంతో సాయంత్రం ఇంటికి చేరుకున్న మృతురాలు మనస్థాపనతో రాత్రి 8 గంటల సమయంలో గడ్డి మందు తాగి అపస్మార్క స్థితిలో ఉన్న ఆమెను గమనించి ఆమె సోదరుడు వెంటనే ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ సోమవారం ఉదయం 11 గంటలకు మృతి చెందిందని, ఆమె ఆత్మహత్యకు ఆంగోత్ శ్రీరామ్, ప్యాంటి కారణమని వారిపై తగిన చర్య తీసుకోవాలని మృతురాలి సోదరుడు తేజవతి బద్రి ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కారేపల్లి ఎస్ఐ పి రామారావు తెలిపారు.

# వారా బంది సడలించి పంటలను కాపాడాలి

**సాగర్ ఆయకట్టు పరిధిలో పంటలు ఎండిపోతున్నాయి..**

**ఈఎన్ సి నరేంద్ర కుమార్ కు రైతు ప్రతినిధులు నల్లమల, బొంతు విజ్ఞప్తి**

**పంటలను కాపాడేందుకు అవసరమైన సాగు నీరు సరఫరా చేస్తాము ఈఎన్ సి హామీ**



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టు పరిధిలో ఎండిపోతున్న మొక్కజొన్న వరి పంటలు కాపాడాలని వారా బంది సడలించి ఆయకట్టు చివర భూములకు సాగునీరు అందించాలని రాష్ట్ర ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ నరేంద్ర కుమార్ కు ఖమ్మం జిల్లా రైతు బంధు కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు విజ్ఞప్తి చేశారు.సోమవారం ఇరిగేషన్ ఇన్ చీఫ్ (ఈఎన్ సి) నరేంద్ర కుమార్ ను సాగర్ విశ్రాంతి భవనం లో రైతులతో కలిసి నల్లమల వెంకటేశ్వరరావు, బొంతు రాంబాబు జిల్లా లో సాగునీటి సమస్యలు ను వివరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు, రాంబాబు సాగర్ ప్రాజెక్టు నుంచి ఎడుమ కాల్వకు విడుదల చేయాల్సిన మేరకు నీరు విడుదల చేయకపోవడం వల్ల వచ్చే తక్కువ ప్రవాహం లో పై జిల్లా అవసరాలు పోను ఖమ్మం జిల్లా ఆయకట్టు కు అవసరమైన నీరు సరఫరా కావడం లేదని అన్నారు. మూడు వేల క్యూసెక్కుల నీరు మాత్రమే పాలేరు రిజర్వాయర్ కు చేరుతుంది అని, మిషన్ భగీరథ అవసరాలు పోను సాగు నీరు రెండున్నర వేల క్యూసెక్కుల మాత్రమే కేటాయించి వారా బందీ పద్ధతి లో సాగు నీరు విడుదల చేయడం వల్ల ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందటం లేదని దీని మూలంగా ఇప్పటికే జిల్లాలో రెండు వేల ఎకరాల్లో మొక్కజొన్న వరి పంట పూర్తి స్థాయిలో ఎండిపోయింది అని వివరించారు, రానున్న ఇరవై రోజుల సాగునీరు చివరి ఆయకట్టు పరిధిలో మొక్కజొన్న వరి పంటలు కు అందేవిధంగా చూడకపోతే వేలాది ఎకరాల్లో పంటలు ఎండిపోయి అవకాశం ఉందని ఖమ్మం జిల్లా ఆయకట్టు కు సాగు నీటి విడుదల ఐదు వేల క్యూసెక్కుల కు పెంచాలని విజ్ఞప్తి చేశారు. సాగర్ కాల్వల సక్రమంగా లేకపోవడం, తూములు, షెటర్స్ ధ్వంసం కావడంతో పాటు, సిబ్బంది అవసరమైన మేరకు లేకపోవడం వల్ల ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందటం లేదు అని అన్నారు. ఈ సందర్భంగా ఈఎన్ సి నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టు పరిధిలో పంటలు ఎండిపోకుండా అని రకాల ప్రయత్నాలు చేస్తామని హామీ ఇచ్చారు. సాగర్ ప్రాజెక్టు నుంచి పాలేరు రిజర్వాయర్ కు వచ్చే నీటి ప్రవాహం పెంచి క్రింది కి నీరు సరఫరా చేస్తామని జిల్లాలో ఉన్న ఇరిగేషన్ అధికారులు ఇరువై రోజులు సమన్వయం తో రైతులు కు అందుబాటులో ఉండే విధంగా చూస్తామని సాగర్ జలాలు సరఫరా ఇబ్బందులు పడుతున్నా చివరి ఆయకట్టు పరిధిలో పంటలను స్వయంగా పరిశీలించి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈఎన్ సి తోపాటు ఖమ్మం జిల్లా ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ శంకర్ నాయక్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెరకు మల్లి కుటుంబరావు, బోనకల్ మండల రైతు బంధు కన్వీనర్ వేమూరి ప్రసాద్, పారా ప్రసాద్, చుంచు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఆందోళనతో హోరెత్తిన పార్లమెంట్

## సభ్యుల నిరసన గళం తో ఉభయ సభలు వాయిదా

## చర్చకు వాయిదా తీర్మానం ఇచ్చిన లోక్ సభ నాయకులు నామ నాగేశ్వరరావు

## ఉభయ సభలను కుదిపేసిన బీఆర్ఎస్ ఎంపీల ఆందోళన

## పార్లమెంట్ ఆవరణలో గాంధీ విగ్రహం ముందు ఎంపీల ధర్నా

**ఖమ్మం ప్రతినిధి, మార్చి 13(విజయం న్యూస్):**

పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వ వైఖరి పట్ల బీఆర్ఎస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆదానీ-హిండెన్ బర్గ్ అంశంతో పాటు కేంద్ర దర్యాప్తు సంస్థల దాడులు, పెరిగిపోతున్న ధరలు, పడిపోతున్న రూపాయి విలువ, నిరుద్యోగం, తదితర అంశాలపై పార్టీ ఎంపీలు చర్చకు పట్టుబడుతూ విపక్షాలతో కలిసి సోమవారం పార్లమెంట్లో ఆందోళనలకు దిగడంతో ఉభయ సభలను కుదిపేసింది. ఈ సందర్భంగా ఎంపీలు చేసిన నినాదాలతో ఉభయ సభలు మార్మోగాయి. ఈడీ, సీబీఐ వంటి దర్యాప్తు సంస్థల దాడులపైనా తక్షణమే ఉభయ సభల్లో చర్చించాలని, ఆదానీ వ్యవహారంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని బీఆర్ఎస్ ఎంపీలు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్, విపక్ష ఎంపీల నినాదాలతో పార్లమెంట్ ఉభయ సభలు అట్టుడికాయి. రెండో విడత పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కాగానే ఈడీ, సీబీఐ దర్యాప్తు సంస్థల దాడులు, అదానీ వ్యవహారంపై వెంటనే ఉభయ ఉభయ సభల్లో చర్చించాలంటూ బీఆర్ఎస్ ఎంపీలు పట్టుబట్టారు. ఈ విషయమై లోక్ సభలో పార్టీ లోక్ సభా పక్ష నేత,ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు, రాజ్యసభలో పార్టీ పార్లమెంటరీ నేత కే.కేశవరావు వాయిదా తీర్మానాలు ఇచ్చారు. అయినా కేంద్రం



పట్టించుకోకపోవడంతో పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ సభను స్తంభింపజేయడంతో సభలను తొలుత మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు. తిరిగి సభలు సమావేశం కాగానే మళ్ళీ ఎంపీలు ఆందోళనకు దిగడంతో ఉభయ సభలు మంగళవారానికి వాయిదా పడ్డాయి.

**కేంద్రం చెప్పు చేతల్లో దర్యాప్తు సంస్థలు : నామ నాగేశ్వరరావు**

బీఆర్ఎస్ ఎంపీలు, విపక్షాల ఎంపీలతో కలసి పార్లమెంట్ ఆవరణలోని గాంధీ విగ్రహం ముందుకు చేరుకుని, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లేకార్డులు చేతబట్టుకుని పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ ధర్నా చేశారు. లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రం కావాలనే పార్లమెంట్లో చర్చకు అనుమతించకుండా తప్పించుకుంటుందని అన్నారు. వాయిదా తీర్మానాలను తోసిపుచ్చుతుందన్నారు. అయినా సరే మళ్ళీ వాయిదా తీర్మానాలను ఇస్తామని నామ స్పష్టం చేశారు. ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై కేంద్ర ప్రభుత్వం ఎందుకు చర్చించదని ప్రశ్నించారు. ప్రధానంగా కేంద్ర దర్యాప్తు సంస్థల పనితీరు పట్ల దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున విమర్శలు, చర్చ జరుగుతోందని, దర్యాప్తు సంస్థలు స్వతంత్రంగా వ్యవహరించడం లేదని, కేంద్రం చెప్పు చేతల్లో నడుస్తున్నాయని అన్నారు. లేని కేసుల్లో ఇరికించి, దర్యాప్తు పేరుతో ఇబ్బంది పెడుతున్నారని, ఈ విషయంపై ఎంపీల వాదనను పార్లమెంట్లో వినిపించేందుకు అవకాశం లేకుండా చేస్తున్నారని అన్నారు. ఈడీ, సీబీఐ దర్యాప్తు సంస్థలను కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున దుర్వినియోగం చేస్తుందని ధ్వజమెత్తారు.మోదీ సమాధానం చెప్పేంత వరకు ప్రశ్నిస్తూనే ఉంటామని నామ స్పష్టం చేశారు. మోదీ పాలనలో ప్రజాస్వామ్యం కూనీ అవుతుందని నామ మండిపడ్డారు.

# ఖమ్మంలో సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ

## చెక్కులను అందజేసిన ఎమ్మెల్సీ తాతామధుసూదన్



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ సిఫార్సుతో ముఖ్యమంత్రి కేసీఆర్ మంజూరు చేసిన 21,33,600 రూ. విలువచేసే (20) సీఎం సహాయ నిధి చెక్కులను జడ్పీచైర్మన్ కమల్ రాజుతో కలిసి వివిధ లబ్ధిదారులకు అందజేశారు. వివిధ అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆస్పత్రులలో వైద్య ఖర్చుల నిమిత్తం ఖర్చయినా వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి కేసీఆర్ గారు సీఎం సహాయ నిధి ద్వారా సహకారం అందిస్తున్నారని తెలిపారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో వైద్య రంగానికి పెద్ద పీట వేస్తూ పెను మార్పులకు ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రవేట్ ఆసుపత్రులలో ఆరోగ్యంతో వైద్య సేవలను పొందిన ఆర్థిక భారమైన నిరుపేదలకు కేసీఆర్ సీఎం సహాయ నిధి ద్వారా సహకారం అందించడం నిరుపేదలపై వారికున్న ఆలోచనలకు నిదర్శనమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఉమామహేశ్వరరావు, జిల్లా రైతు సమితి సమన్వయ అధ్యక్షులు నల్లమల్ల వెంకటేశ్వర్లు, జిల్లా యువజన అధ్యక్షులు చింతనిప్పు కృష్ణ చైతన్య, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఖమర్ తదితరులు పాల్గొన్నారు.




# అధికార అహంకారంతో ఊగిపోతున్న బిజెపి

- రాష్ట్రంలో టిఆర్ఎస్ పాలన ఇక చాలంటున్న ప్రజలు
- తెచ్చుకున్న తెలంగాణను నవ్వుల పాలు చేసిన టిఆర్ఎస్
- దబ్బుతో ప్రజలను కొనుగోలు చేయొచ్చన్న భ్రమల్లో ఉన్న టిఆర్ఎస్, బీజేపీ
- రాష్ట్ర ప్రజల సంక్షేమంగా ఉండాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలి
- హాథ్ సే హాథ్ జోడో యాత్రలో టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు

**(నేలకొండపల్లి/కూసుమంచి-విజయంన్యూస్)**



పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలం ఇస్లావత్ తండా గ్రామంలో హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ జెండాను, ఆవిష్కరించి అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ అధికారం, అహంకారంతో తెలంగాణ ప్రజల ఆత్మగౌరవంపై బిజెపి అడుగులు వేస్తూ అణగదొక్కుతున్నదని రాయల నాగేశ్వరరావు అన్నారు. అధికారానికి,అడ్డులేదన్న అహంభావపూరిత వాతావరణంలో తెలంగాణ పై బిజెపి దాడిచేయడానికి వస్తున్నట్లు కనిపిస్తున్నదన్నారు..తెలంగాణ ప్రజలను అనగదొక్కాలని చూసిన ప్రతి సందర్భంలో ఇక్కడి ప్రజలు మట్టి మనుషులుగా ఎదిరించి ఎదురొడ్డి పోరాటం చేశారే తప్పా తలవంచుకున్న చరిత్ర ఈ పోరాటాల గడ్డకు లేదన్నారు. అధికారం ఉందన్న అహంకారంతో విర్రవీగుతున్న బిజెపికి ఇక్కడి ప్రజలు అదే బుద్ధి చెప్తారని హెచ్చరించారు.రాష్ట్రంలో టిఆర్ఎస్ పాలన ఇక చాలు అని ప్రజలు కోరుకుంటున్నట్లు చెప్పారు. దోపిడి, అవినీతికి పాల్పడుతూ, ఉన్న వనరులను ప్రజలకు ఇవ్వకపోగా తెచ్చుకున్న తెలంగాణను టిఆర్ఎస్ నవ్వుల పాలు చేసిందని వండిపడ్డారు.